www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 275 | శుక్రవారం | 07- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## స్వయంపరిపాలన దినోత్సవం



3

## కోళ్లఫారాల్లో పెరుగుతున్న గుడ్ల నిల్వలు



తొలిఅడుగు, చెన్నై: నామక్కల్ కోళ్ల ఫారాల్లో 2 కోట్ల గుడ్లు నిల్వ ఉండడంతో యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామక్కల్ మండల పరిధిలో నామక్కల్, ఈరోడ్, తిరుప్పూర్, పల్లడం తదితర ప్రాంతాల్లో 6 కోట్లకు పైగా కోళ్లను పెంచుతున్నారు. ఆ కోళ్లు ప్రతిరోజు 5 కోట్ల గుడ్లు పెడుతుంటాయి. ఈ గుడ్లను రాష్ట్ర ప్రభుత్వ పౌష్టికాహార పథకంలో వినియోగిస్తుండగా, పొరుగు రాష్ట్రాలు, విదేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విస్తరణ, ఎండల కారణంగా ప్రజలు కోడిగుడ్ల వినియోగం తగ్గించారు. దీంతో, కోళ్ల ఫాంలలో గుడ్లు నిల్వలు పెరుగుతున్నాయి. డిమాండ్ తగ్గడంతో ఐదు రోజుల్లో గుడ్డుపై సుమారు 1.10 పైసలు తగ్గించి ప్రస్తుతం ఫాం ధర 3.80 పైసలుగా ఉంది. ప్రస్తుతం పాంలలో 2 కోట్ల గుడ్లు నిల్వ ఉన్నాయని, మరో రెండు రోజుల్లో ఇవి పాడయ్యే అవకాశముందని, అలాగే, నిల్వలు కూడా పెరిగే అవకాశముందని ఫాం యజమానులు వాపోతున్నారు.

### రెండు కేసుల్లో ఊరట

## ఓ కేసులో షాక్..




తొలిఅడుగు, అమరావతి : సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఆదోని కేసులో ఎదురుదెబ్బ తగులగా.. మరో రెండు కేసుల్లో స్వల్ప ఊరట లభించింది. తనపై పెట్టిన కేసులను కొట్టివేయలంటూ పోసాని కృష్ణ మురళి దాఖలు చేసిన పిటిషన్‌పై

2

### తెలుగు రాష్ట్రాలకు

## బిగ్ అలర్ట్



2

తొలిఅడుగు, హైదరాబాద్ :ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తెలుగు

## రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో

# మూడు బిల్లులు



- వర్గీకరణ, రిజర్వేషన్ల పెంపునకు ఓకే
- ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ ఫ్యూచర్ సిటీ
- 30 వేల ఎకరాల్లో అభివృద్ధి.. 'ఫ్యూచర్ సిటీ
- హెచ్ఎండీఏ పరిధిలోని 36 గ్రామాలు కూడా బదిలీ
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

తొలిఅడుగు, హైదరాబాద్ : షెడ్యూల్డు కులాల (ఎస్సీ) వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చట్టాలను రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సర్వేలు, కమిషన్ల నివేదికలు, మేధావులు, కుల సంఘాల అభిప్రాయాల ఆధారంగా విస్తృత కసరత్తు చేసి, చట్టాల రూపకల్పనకు మార్గాన్ని సుగమం చేసింది. ఈ మేరకు మూడు ముసాయిదా బిల్లులకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుతోపాటు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతంబీ విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రెండు ముసాయిదా బిల్లులకు ఆమోద ముద్ర వేసింది. వీటిని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలని నిర్ణయించింది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలు.. ముఖ్యంగా తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రానికి తమ వాణిని వినిపించాలని తీర్మానించింది. ఇందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్య ంలో అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంజరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 9 గంటల వరకూ ఆరు గంటలపాటు సుదీర్ఘంగా కొనసాగింది.

2

### గ్రూప్ 1 పోస్టులు అమ్మకానికి పెట్టినట్లు

## తప్పుడు ప్రచారం




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ కమీషన్ (టీజీపీఎస్సీ) మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు మొత్తం 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు

2

### 'ప్రపంచ చరిత్ర'

## పుస్తకం ఆవిష్కరణ



తొలిఅడుగు, విశాఖపట్నం : దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని.. ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందని తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలోని గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు

2

## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ



తొలిఅడుగు, హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తాననని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది.

## హెూలీకి ప్రత్యేక రైళ్లు



తొలిఅడుగు, సికింద్రాబాద్ : హెూలీ పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా రైల్వే శాఖ వివిధ మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఇప్పటికే ప్రకటించిన ప్రత్యేక రైళ్లకు అదనంగా ఇప్పుడు మరో 22 హెూలీ ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలుతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల ప్రయాణీకులకు లబ్ధి చేకూరేలా రైల్వే శాఖ ఈ ప్రత్యేక రైళ్లను నడపనుంది. మార్చి 7 తేదీ నుంచి 18వ తేదీకి మధ్య ఈ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఓ

## ఆర్జీవీకి భారీ ఊరట



2

తొలిఅడుగు, అమరావతి : వరుస కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వివాదాస్పద డైరెక్టర్

## హైదరాబాద్‌లోనే తిష్ఠ



2

తొలిఅడుగు, హైదరాబాద్ : వీసా గడువు ముగిసినా నగరంలో అక్రమంగా ఉంటూ అసాంఘిక

## గంజాయిపై ఉక్కు పాదం



తొలిఅడుగు, అమరావతి : ఏపీ శాసమండలిలో మాదక ద్రవ్యాల వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హెూంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను

2

# తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదు అవుతుండగా.. కొన్నిప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి.. చాలా ప్రాంతాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. దిగువ ట్రోపోఆవరణములో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, రాయలసీమలో పడమర - వాయువ్య దిశగా గాలులు వీస్తున్నాయని పేర్కొంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉండనున్నట్లు తెలిపింది. అటు తెలంగాణలో సాధారణం కంటే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, హనుమకొండలో ఎండ మండిపోతోంది. ఇవాళ ఖమ్మంలో 40 డిగ్రీలకు దగ్గర్లో ఉష్ణోగ్రత నమోదయ్యే ఛాన్స్ ఉంది. హైదరాబాద్‌లోనూ 37 డిగ్రీలు దాటేస్తోంది ఎండ. తెలుగురాష్ట్రాల్లో మార్చిలోనే 125 ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెప్తున్నారు.

# గ్రూప్ 1 పోస్టులు అమ్మకానికి పెట్టినట్టు తప్పుడు ప్రచారం



మొదటిపేజీ తరువాయి

మొత్తం 31,383 మంది క్వాలిఫై అవగా కేవలం 21,093 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే 67.17 శాతం మాత్రమే పరీక్ష రాశారన్నమాట. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుంది. అయితే తాజాగా గ్రూప్ 1 ఉద్యోగాలపై కొందరు వ్యక్తులు తప్పుడు వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా వీటిపై స్పందించిన టీజీపీఎస్సీ ఆ వార్తలను ఖండించింది. సోషల్ మీడియాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరువునష్టం దావా వేస్తామంటూ కమిషన్ ప్రకటించింది. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాకుండా గ్రూప్ 1 నియామక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని, ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకున్నామనీ పేర్కొంది. సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది.

# 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ



రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి నిర్మల సీతారామన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, ఇద్దరం కలిసి ఎన్టీఆర్ దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నామని, ఆయన అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు.

# రెండు కేసుల్లో ఊరట.. ఓ కేసులో షాక్..

మొదటిపేజీ తరువాయి

(గురువారం) హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులపై అసభ్యకర వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యవహారంలో రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తనపైన రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఐదు కేసులను కొట్టివేయాలంటూ పోసాని కృష్ణ మురళి క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపింది.

ఆదోని పోలీసులు నమోదు చేసిన కేసులో ఇప్పటికే పీటీ వారెంట్ అమలు అయినందున పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఇక విశాఖలోని పద్మనాభం పోలీస్ స్టేషన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా సూళ్ళూరు పేట, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం, అనంతపురం పోలీసులు నమోదు చేసిన కేసులలో పీటీ వారెంట్ అమలు కాలేదని అడిషనల్ అడ్వకేట్ జనరల్ నివేదించారు. ఈ నాలుగు కేసులకు సంబంధించి పిటిషనర్ విషయంలో తొందరపాటు చర్యలు వద్దని సూచించింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3)కి అనుగుణంగా నడుచుకోవాలని పోలీసులకు హైకోర్ట్ స్పష్టం చేసింది.

కాగా.. చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కల్యాణ్‌లను దూషించారంటూ పోసాని కృష్ణ మురళిపై టీడీపీ, జనసేన పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై దాదాపు 16 కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గత నెలలో (ఫిబ్రవరి 28న) హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పోసానిని అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసానిని పీటీ వారెంట్‌తో నరసరావుపేట కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపారు. ఆపై ఆదోని మూడో పట్టణ పోలీసులు పీటీ వారెంట్‌పై పోసానిని గుంటూరు జైలు నుంచి తీసుకొచ్చి ఆదోని



జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ ఇన్‌చార్జి మేజిస్ట్రేట్ అపర్ణ ఎదుట హాజరుపరిచారు. న్యాయాధికారి ఆయనకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. తనను ఆదోని జైలులో కాకుండా కర్నూలు జిల్లా జైలులో ఉంచాలని పోసాని కోరగా.. ఆయన విజ్ఞప్తి మేరకు కర్నూలు జిల్లా జైలుకు పంపుతూ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీచేశారు. దీంతో ఆయనను కర్నూలు శివారులోని పంచలింగాలలో ఉన్న జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

# ఆర్జీవీకి భారీ ఊరట



రామ్‌గోపాల్ వర్మకు..కాస్త ఊరట లభించింది. సీఐడీ పోలీసులు నమోదు చేసిన ఓ కేసుపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. 2019లో విడుదలైన సినిమాపై ఇప్పుడు ఫిర్యాదు చేయడమేంటని కోర్టు ప్రశ్నించింది. గుంటూరు సీఐడీ పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు రామ్‌గోపాల్ వర్మ. విద్వేషాలు రెచ్చగొట్టేలా సినిమా తీశారంటూ వర్మపై గతంలో ఫిర్యాదులు అందాయి. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి తీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఆర్జీవీపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బందారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ పోలీసులు ఆర్జీవీకి నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌కి సంబంధించి ఆర్జీవీ తరపు న్యాయవాదులు నేడు తమ వాదన వినిపించారు. 2019లో విడుదలైన సినిమాపై ఇన్నాళ్లకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే ఈ కేసుపై విచారణకు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్జీవీపై సీఐడీ తదుపరి చర్యలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

# హైదరాబాద్‌లోనే తిష్ఠ




మొదటిపేజీ తరువాయి

కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు విదేశీయులను వెస్ట్‌జోన్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి దేశాలకు పంపించారు. లైబీరియాకు చెందిన కర్మో మార్టిన్ స్టూడెంట్ వీసాపై 2019లో నగరానికి వచ్చాడు. నిజాం కళాశాలలో 2020 నుంచి 2023 వరకు చదువుకున్నాడు. బ్యాక్ లాగ్‌లు ఉన్నాయని తప్పుడు సమాచారం ఇస్తూ వీసాను పొడిగించుకుంటున్నాడు.

సీసీఎస్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని ఫిబ్రవరి 26న లెబనాన్‌కు పంపించారు. ఉగాండాకు చెందిన పి కబటుకు మేరీ అపోలో ఆస్పత్రిలో చికిత్స తీసుకోవాలంటూ మెడికల్ వీసాపై 2024 డిసెంబర్‌లో నగరానికి వచ్చింది. నగరంలో ఉంటూ వ్యభిచారం చేస్తుండగా సీసీఎస్ అధికారులు అరెస్ట్ చేశారు. విచారణలో మెడికల్ వీసాపై వచ్చిన మేరీ ఇప్పటి వరకు అపోలో ఆస్పత్రికి వెళ్లలేదని తెలుసుకున్నారు. ఆమెను ఈనెల 4న ఉగాండాకు తిరిగి పంపించారు. నైబీరియాకు చెందిన స్టూడెంట్ వీసాపై 2022లో నగరానికి వచ్చాడు. ఏవీ కాలేజ్‌లో చదువుకునేందుకు వీసా తీసుకున్న ఇతడు కనీసం అడ్మిషన్ కూడా తీసుకోకుండా అక్రమంగా ఉంటున్నాడు. వ్యభిచార గృహం నిర్వహణ కేసులో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతడిని ఈనెల 5న లైబీరియాకు పంపించారు.

# గంజాయిపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు. డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు.

దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో మూడు బిల్లులు

అనంతరం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్ నిర్ణయాలను విలేకరులకు వెల్లడించారు.

'ఎస్సీ వర్గీకరణకు దశాబ్దాలుగా పోరాటాలు జరిగాయి. సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కొన్ని గంటల్లోనే.. దానిని తమ ఇందిరమ్మ ప్రభుత్వం తూ.చా. తప్పకుండా అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అన్న మాట ప్రకారం.. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేశారు. ఆయన ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించింది. కమిషన్ సిఫారసులను పునఃపరిశీలన చేయాలంటూ వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించాలంటూ మళ్లీ షమీమ్ అక్తర్ కమిషన్‌కు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండడానికి, మొక్కుబడిగా చేశారన్న ఇబ్బంది రాకుండా ఉండడానికి మళ్లీ కమిషన్‌కు అప్పగించాం. వీటిని పరిశీలించిన కమిషన్.. ప్రభుత్వానికి మరోసారి నివేదిక ఇచ్చింది. దాని ఆధారంగా ముసాయిదా బిల్లును రూపొందించాం" అని పొంగులేటి వివరించారు. దీనిని రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, చట్ట రూపంలో తీసుకురావాలని క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కుల గణన సర్వే, బలహీన వర్గాల సంఘాలు, మేధావుల సలహాలపై క్యాబినెట్‌లో చర్చించామని, ఈ వివరాలతో రాబోయే శాసన సభ సమావేశాల్లో బిల్లులను ప్రవేశపెట్టనున్నామని వెల్లడించారు.

# పుట్టిన రోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

తొలిఅడుగు, జనగాం, మార్చి 06 : జనగామ పట్టణానికి చెందిన గాజులపాటి మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్ అరటిపండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ... జనగాం అమ్మ ఫౌండేషన్ ఆలోచనలు నిల్వ నీడలేని నిరాశ్రయులకు అనాథలను ప్రజలు యువత వారి పుట్టినరోజు పెళ్లి రోజులు వేడుకల సందర్భంగా అన్నదానం పండ్లు పంపిణీ కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారని తెలియజేశారు. పుట్టినరోజు జరుపుకుంటున్న మోక్షజ్ఞకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ ఫౌండేషన్ టీం తరపున ఈ కార్యక్రమాన్ని ముందు నిర్వహించిన టీం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మద్దెల కార్తిక్,మహమ్మద్ అఫ్రోజ్,మహమ్మద్ యాకూబ్, ముపూడి అజయ్,మరియు తదితరులు పాల్గొన్నారు.



# స్వయంపరిపాలన దినోత్సవం



తొలిఅడుగు, చిన్నకోడూరు, మార్చి 06 : చిన్నకోడూరు మండల పరిధిలోని చౌడారం మందిర ఎల్లమ్మ జాలు ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గా పాల్గొన్న విద్యార్థులు ఉపాద్యాయులుగా ఒక రోజు వ్యవహరించి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రదానోపాద్యాయులుగా– డి. శ్రీనిధి, డీఈవో– ఈ. అరుణ్, ఏంఈవో– వి. నిఖిల్, ఉపాధ్యాయులు గా సీహెచ్. హర్షిత, డి. శ్రీవర్షిణి, పి. అవంతిక, బి. అభినయ్, పి.బాలప్రకాష్ వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు – ఈ. సత్తయ్య, జైపాల్ రెడ్డి, వీవీ బి. మానస అద్వర్యం లో నిర్యహించడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతి ఇవ్వడం జరిగింది.

# అమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో అన్నదానం

తొలిఅడుగు, జనగామ, మార్చి 06 : రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మానవత్వంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు వారి పేరు తెలియజేయలేదు ఈ సేవ కార్యక్రమాన్ని ముందు నడిపించిన అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులను జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ నిస్వార్ధ సేవకుని నిర్వచనం రోజు రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఆ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ పేరు కూడా కోరుకోవడం లేదు వారికి అమ్మ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కాలనీ ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.



# బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

- 41వ రోజుకు చేరిన సిపిఎం రిలే నిరాహార దీక్షలు
- అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి-
- సిపిఎం శాఖ కార్యదర్శి ఎర్ర ఇస్సాక్



తొలిఅడుగు, జనగామ, మార్చి 06 : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు గురువారం 41వ రోజు సిపిఎం శాఖ కార్యదర్శి ఎర్ర ఇస్సాకు దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఇప్పటికైనా ఎంపీ మరియు అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే ఇవ్వాలి ఈ న్యాయమైన పోరాటానికి ప్రజలు మద్దతు నివ్వాలని అన్నారు. ఇక్కడున్న మహిళలందరినీ ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు ఇక్కడ మొత్తం మహిళలు ఉదయం లేచి మున్సిపల్ లో హోటల్లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలునడకన వస్తుంటారు కాబట్టి వారి న్యాయమైన కోరికను అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రజానాట్యమండలి కళాకారుల సంగం నుండి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఈక్కడ అండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్

దీక్షలు కూర్చున్నవారు

చింత అనిత గాది లావణ్య కంతి సామ్సన్ ఎండి రజియా ఎం రమణ మహేశ్వరం అఖిల కొండ అంజమ్మ ఎర్రోజు లక్ష్మీనారాయణ మబ్బు నరసయ్య చిర్రోను రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్ లో సందడి చేసిన కొమురవెల్లి మల్లన్న వేషాదారుడు శ్యామ్:

**– శాలువా కప్పి స్వాగతం పలికిన పాతకోట బండారి మల్లన్న:**





తొలిఅడుగు, కల్వకుర్తి మార్చి 6 : కొమరవెల్లి మల్లన్న దేవస్థానం ఆవరణలో మల్లన్న వేషధారణలో శ్యాము అందర్నీ ఆకట్టుకునే విధంగా సాక్షాత్తు కొమరవెల్లి మల్లన్న చూసినట్టు అనిపిస్తుంది. ప్రజల మనసులలో స్థానం దక్కించుకున్నారు. అదేవిధంగా శము తన కుటుంబ సభ్యులతో కలిసి నాగర్ కర్నూల్ వివాహ వేడుకలకు బయలుదేరుతుండగా ఆమనగలు సమీపంలో ఒక టీ పాయింట్ దగ్గర సందడి చేశారు. అదేవిధంగా పాతకోట బండారి మల్లన్న కొమరవెల్లి మల్లన్న వేషధారణ ధరిస్తున్న శ్యాముకు ఘన స్వాగతం పలికారు. తరువాత శాలువాతో సత్కరించారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయంతో పాటు పట్టు చీర కానుక

**– మేనమామల ఆదరిస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్**

తొలిఅడుగు, కల్వకుర్తి మార్చి 6 :కల్వకుర్తి నియోజకవర్గంలో ఎక్కడ ఎవరు చేయని విధంగా పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ట్రస్ట్ ఏదైనా ఉందంటే అది కడ్తాల్ మండలంలోని జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని చెప్పుకోవచ్చు. ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజలతోనే మమేకమవుతూ వారికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంగా భావించి ట్రస్టు ద్వారా అనేక పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తున్నారు. పేదింటి టి ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ కట్నం కింద 21000 తో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ నీలా రెడ్య దంపతుల కుమార్తె అశ్విని వివాహానికి 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్





తులసి రామ్ నాయక్ హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు సక్రి ప్రియా రమేష్ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు రవి రాజా శ్రీను గోపాల్ రాజశేఖర్ గోపాల్ బిక్కు మల్లేష్ హిరా రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో తాగునీటి ఎద్దడి

**– పట్టించుకోని పంచాయతీ సిబ్బంది**

తొలిఅడుగు, జీలుగుమిల్లి, మార్చి 06 : వేసవి రాకుండానే మండల కేంద్రం జీలుగుమిల్లిలో తాగునీటి ఎద్దడి చోటుచేసుకుంది. స్థానిక ఇస్కాన్ టెంపుల్ సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకుకు ఉన్న బోరు రెండు రోజుల క్రితం పాడైపోయింది. ఈ బోరు పరిధిలో ఉన్న ఎన్నో కుటుంబాలు త్రాగునీరు దొరకక మంచినీళ్ల కోసం నాన అవస్థలు పడుతున్నారు. సమస్య గురించి స్థానిక పంచాయతీ కార్యదర్శులు ప్రశ్నిస్తే నేనేం చేయను, మోటర్ కాలిపోయింది, దీనిని రిపేరు చేయాలంటే ఏఈ, డిఈలు అనుమతులు కావాలని అప్పటివరకు నేనేం చేయలేనని చెప్పటం.. గమనార్హం! ఒకపక్క జగదాంబ అమ్మవారి తిరునాళ్లతో ప్రతి ఇల్లు బంధువులతో నిండి ఉంది. దీంతో నీటి కోసం మహిళలు ప్రక్క వీధుల నుండి తీసుకురావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో పన్నులు కడుతున్న తరచూ తాగునీటి సమస్యలు తమకు తప్పడం లేదని ప్రజల పంచాయతీ తీరును విమర్శిస్తున్నారు. గతంలో గ్రామంలో అక్కడక్కడ చేతిపంపులు ఉండేవి, ఇప్పుడు అవి కూడా కనుమరుగు కావడంతో గుక్కెడు నీటి కోసం నానా అవస్థలు పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. తక్షణం మోటార్ కు మరమ్మతులు చేపట్టి త్రాగునీరు అందించకపోతే ఆందోళనకు సిద్ధమవుతావని మహిళలు హెచ్చరిస్తున్నారు. తక్షణం పంచాయతి సిబ్బంది స్పందించి త్రాగునీరు అందించాలని ప్రజల సర్వత్ర కోరుతున్నారు.

## అల్ట్రావాయిలెట్ తొలి ఈ-స్కూటర్



బెంగళూరు,తొలిఅడుగు, : ఎలక్ట్రిక్ ప్రీమియం మోటర్‌సైకిళ్ల తయారీ సంస్థ అల్ట్రావాయిలెట్..తాజాగా స్కూటర్ల విభాగంలోకి అడుగుపెట్టింది. తన తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ టెసెరాక్ట్‌తోపాటు మోటర్‌సైకిల్ షాక్‌వేవ్‌ను కూడా దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.2 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధర తొలి 10 వేల యూనిట్లకు మాత్రమే వర్తించనున్నదని, ఆ తర్వాత స్కూటర్ ధరను రూ.1.45 లక్షలకు పెంచనున్నట్లు కంపెనీ సీఈవో, కో-ఫౌండర్ నారాయణ్ సుబ్రమణ్యం తెలిపారు. అలాగే ఈ-బైక్ షాక్‌వేవ్ ప్రారంభ ధర రూ.1,49, 999గా నిర్ణయించింది. ఈ ధర తొలి వెయ్యి బైకులకు మాత్రమే వర్తించనున్నదని, ఆ తర్వాత ఈ బైకును రూ.1.75 లక్షలకు సవరించనున్నట్లు ఆయన చెప్పారు. సింగిల్ చార్జింగ్‌తో 260 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

# హైదరాబాద్‌లో అవంతి యూనిట్

హైదరాబాద్, తొలిఅడుగు, : పెంపుడు జంతువుల ఆహార పదార్థాల తయారీ సంస్థ అవంతి గ్రూపు..తాజాగా పిల్లి ఆహార పదార్థాలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా అవంతి గ్రూపు సీఎండీ ఇంద్ర కుమార్ అల్లూరి మాట్లాడుతూ..పెంపుడు జంతువులకు నాణ్యమైన ఆహారపదార్థాలను అందించడానికి సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తున్నదని, దీంట్లోభాగంగా హైదరాబాద్‌లో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. మరోవైపు, అవంతి ఫీడ్స్‌లో ఐఐఎఫ్‌ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ తన వాటాను మరింత పెంచుకున్నది. 59.55 లక్షల షేర్లు లేదా 4.4 శాతం వాటాను గురువారం కొనుగోలు చేసింది. ఒక్కో షేరుకు రూ.786 చొప్పున రూ.469.82 కోట్లతో ఈ వాటాను పెంచుకున్నది.



# ముంబైలో టెస్లా తొలి షోరూమ్.. నెల అద్దె ఎంతో తెలుసా..?

తొలిఅడుగు, : లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. తన తొలి షోరూమ్‌ను దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు బుధవారం వెల్లడించాయి. సీఆర్ఈ మ్యాట్రిక్స్ వివరాల ప్రకారం.. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారు. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసింది. ఎలన్ మస్క్ సారథ్యంలోని టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో వాణిజ్య అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన కీలక అంశాలను కూడా ఇరువురూ ప్రస్తావించినట్లు సమాచారం. మోదీతో భేటీ అయిన రోజుల వ్యవధిలోనే టెస్లా ఈ చర్యలు చేపట్టడం విశేషం. ఇక భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను ఏర్పాటుకు దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాలను సంస్థ ఎంపిక చేసింది. ఇటీవలే నియామకాల ప్రక్రియ కూడా చేపట్టింది. కస్టమర్ రిలేటెడ్, బ్యాక్‌ఎండ్ జాబ్ సహా 13 ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులు కావాలంటూ ప్రకటన ఇటీవలే చేసింది. ఇందులో సర్వీస్ టెక్నీషియన్, సలహాదారు పోస్టులు వంటి వాటికి ఢిల్లీ, ముంబై నగరాల్లో నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. మిగిలిన పోస్టులకు ఉద్యోగులను కేవలం ముంబై కేంద్రంగా తీసుకోనున్నట్లు ప్రకటనలో పేర్కొంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

అఖండ మహిమాన్వితుడు...

శ్రీ గురు రాఘవేంద్రుడు

పూజ్యాయ రాఘవేంద్రాయ/సత్యధర్మ రతాయచ/భజతాం కల్పవృక్షాయ/నమతాం కామధేనవే. శ్రీ గురు రాఘవేంద్ర స్వామి (1595–1671) హిందూ మత ద్వైత సిద్ధాంతానికి సంబంధించిన ఒక ప్రముఖమైన గురువు. 16వ శతాబ్దంలో జీవించారు. ఆయన వైష్ణవాన్ని (విష్ణువుని కొలిచే సిద్ధాంతం) అనునయించారు, మధ్వాచార్యులు బోధించిన ద్వైతాన్ని అవలంబించారు. ఆయనను శిష్యగణం ప్రహ్లాదుడి అవతారంగా భావిస్తారు. మంత్రాలయంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర తీర్థులు భక్త కోటికి కష్టాలు కడ తేరుస్తూ మంత్రాలయం మహర్షిగా భక్తుల పూజలు అందు కుంటున్నారు. మంత్రాలయ ఋషి రాఘవేంద్రులు మానవ కళ్యాణం కోసం వెలిసిన మహిమాన్విత మహనీయుడు శ్రీరాయలు. భక్తులు రాఘవేంద్ర స్వామిని శ్రీరాయలు అని పిలుచు కుంటారు. తమిళ నాడు లోని కుంభకోణం మధ్వ మఠాన్ని 1624 నుండి 1636 వరకూ మఠాధిపతిగా పాలించి ఆపై ఉత్తరానికి యాత్రలు చేసారు. ఆయన శ్రీమూల రాముడి, శ్రీ పంచముఖ ముఖ్య ప్రాణదేవరు (పంచముఖ హనుమంతుడు) యొక్క పరమ భక్తులు. పంచ ముఖిలో తపస్సు చేశారు. పంచ ముఖ హనుమంతుణ్ణి దర్శించారు.(హనుమంతుని పంచముఖ దర్శనం శ్రీరామ చంద్రులు తర్వాత దర్శించినది శ్రీ రాఘవేంద్ర తీర్థులు మాత్రమే) మంత్రాలయంలో తన మఠాన్ని స్థాపించారు. అక్కడే జీవ సమాధి పొందారు. శ్రీ రామవేంద్ర తీర్థ స్వామి విలక్షణ ప్రతిభగల, అద్భుత మహిమలు నెఱపిన మహ నీయుడు. ఆయన తుంగ భద్ర తీరమునందు మంత్రాల యము అను ప్రదేశములో శ్రావణ బహుళ ద్వితీయ నాడు (క్రీ.శ.1671) బృందావనములో ప్రవేశించారు. ఆ దినాన్ని స్వామి ఆరాధనా దినంగా జరుపు కుంటారు. రాఘవేంద్ర తీర్థస్వామి అన్నది ఆ వ్యక్తి సన్యాసాశ్రమపు నామము. పూర్వాశ్రమంలో ఆయన పేరు వెంకట భట్టు. తండ్రి పేరు వీర కృష్ణ భట్టు. తల్లి పేరు గోపమ్మ, ఆ దంపతులకు అతను చివరి కొడుకు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన వెంకటభట్టు చాలా తెలివైన వాడు. సంస్కృతంలో, కావ్యములు వేదాలు, మీమాంస మున్నగునవి ఆయన మధురకు చెందిన శ్రీలక్ష్మీ నరసింహాచారి వద్ద చదువు కున్నారు. తాత శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకట నాథుడి బాల్యం లోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేర దీశారు. బావ పెంపకంలోనే వెంకట నాథుడు సర్వశాస్త్ర పారంగతు డయ్యారు. విద్యాభ్యాసానంతరము సరస్వతి బాయిని వివాహం చేసుకుని, పేదరికం కారణంగా, తన కాపురాన్ని కుంభ కోణమునకు మార్చారు. అక్కడ శ్రీ మధ్వాచార మత గురువులలో ఒకరైన శ్రీ సుధీంద్ర తీర్థ స్వామి వారికి శిష్యుడయ్యారు. గురువు చెప్పగా శిష్యుడు వ్యాఖ్య వ్రాస్తూ ఉంటూ ఉండేవారు. ఒకనాడు ఒక ఘటం గురువుకే విడివడలేదు. ఆలోచించి రేపు చెబుతానని గురువు ఆనాటికి పాఠం చూపించారు. ఆ రాత్రి శిష్యుడు గురువుకు సందేహం వచ్చిన ఘట్టానికి సంబంధించిన వ్యాఖ్య తాను రచించి మరీ నిద్రపోయారు. మరునాడు గురువు శిష్యుని ఎంతగానో పొగడి, ఇతర శిష్యుల సమక్షంలో 'పరిమళ ఆచార్య అను బిరుదం ఇచ్చారు. కొన్నాళ్లకు శ్రీ సుధీంద్ర తీర్థ స్వామికి జబ్బు చేయగా, తనకు అవసాన కాలం సమీపించిన విషయం తెలుసుకుని, తన అనంతరం మధ్వ పీఠం నడవ డానికి వెంకట భట్టే తగిన వాడని నిర్ణయించారు. ఆజ్ఞాపూర్వకంగా గురువు చెప్పినది శిష్యుడు విన్నా, తనకు నడి వయస్సు భార్య యువతి, ముక్కు పచ్చలారని, ముద్దు కుమారుని కలిగి ఉన్న పరిస్థితులలో విచారించి, భగవత్ కైంకర్యంనకే తన భవిష్య జీవితాన్ని అంకితం చేయడానికి కృత నిశ్చయు డయ్యారు. సుధీంద్రులు వెంకట నాథుని తంజావూరు చెంతగల హనుమంత పురం లోని తన ఆశ్రమానికి తీసుకునిపోయి శాస్త్రోక్తంగా సన్యాస దీక్షనిచ్చి పీఠాధిపత్యం అప్పగించారు. దీక్షానామం "శ్రీ రాఘవేంద్ర తీర్థస్వామి" అనే పేరు స్వీకరించారు. కొద్ది కాలానికి అనంతరం సుధీంద్ర తీర్థస్వామి తనువు చాలించారు. శ్రీ రాఘవేంద్రుడు పీఠ అధిపతి అయ్యారు. ఆయన ప్రహ్లాదుని అపరావతారమని, అందువలన యెన్నో యోగ మహిమలు నెరపగలు గతున్నారని ప్రఖ్యాతి కలిగింది. కాలక్రమాన రాఘవేంద్ర స్వామి వృద్ధుడయ్యారు. భౌతిక కాయం బృందావనంలో ప్రవేశింప వలసిన కాలం వచ్చిందని తెలుసు కున్నారు. ప్రహ్లాదుడు యాగం చేయడం చేత పవిత్రత కూర్చుకున్నదని ప్రఖ్యాతి గల మాంచాలి అనే గ్రామాన్ని స్వామి తన బృందావన స్థానంగా ఎంచుకున్నారు. ఆ గ్రామం తుంగ భద్ర తీరాన ఆదోని తాలూకా ఉత్తరపు కొనను ఉన్నది. గ్రామ దేవత పేరు మాంచాలమ్మ. మాంచాలమ్మ ఆలయాన్ని పట్టి ఆ ఊరికి మాంచాలి అనే పేరు వచ్చింది. స్వామి బృందావనం వెళ్ళాక, అక్కడికి వెళ్లిన రోగులు కుష్టు, మూగ, గుడ్డి మున్నగు దారుణ వ్యాధులతో బాధపడే వారు. మంత్ర ముగ్ధులయి రోగ నిర్ముక్తులు అవుతూ ఉండడం వల్ల దానికి మంత్రాలయం అనే పేరు వచ్చింది. ఆ గ్రామాన్ని నవాబు సిద్ధి మస్సానెత్‌ఖాన్, స్వామికి (మద్రాస్ డిస్ట్రిక్ట్ గెజిటీర్ పునర్ముద్రణ 1916 చాప్టర్ 15 ఆదోని తాలూకా పేజీ 213) శ్రోత్రియంగా ఇచ్చారు. మద్రాసు గవర్నర్ థామస్ మన్రోకు రాఘవేంద స్వామి చూపిన అద్భుతాలు బళ్లారి జిల్లా గెజిటీర్‌లో చూడవచ్చు. అలా రాఘవేంద్రుల యశశ్చంద్రికలు దశదిశలా పాకాయి. వెంకన్న పంతులు విశేష ధనం వెచ్చించి అక్కడ స్వామి బృందావనానికి ఏర్పాట్లు చేసి గుళ్లు గోపురాలు కట్టించారు.రాఘవేంద్రస్వామి సంగీతంలో కూడా నిష్ణాతులే, ఆయన కాలంలో ఆయనో గొప్ప వైణికుడు కూడా. గురువు తరువాత మఠం బాధ్యత లు స్వీకరించి ఆపై దక్షిణ భారత దేశమంతా విజయం చేయటానికి వెళ్లి వచ్చి, మార్గంలో ఎన్నో అద్భుతాలను తన శిష్య బృందానికి చూపిస్తూ మధ్వప్రోక్త ద్వైత సిద్ధాంతానికి బాగా ప్రచారం చేసారు. అసమాన శేముషీ దురంధరుడైన రాఘవేంద్రు నికి టిప్పణాచార్య చక్రవర్తిగా బిరుదు లభించింది. వ్యాకరణ శాస్త్రం లో ఆయన ప్రజ్ఞా పాటవా లకు మెచ్చి మహా భాష్యకార బిరుదంతో సన్మానించారు. ఆయన స్వతంత్ర రచనల్లో జైమిని పూర్వ మీమాంస సూత్రాలకు రాసిన భాష్యం భట్ట సంగ్రహం భారతీయ తత్వశాస్త్రానికి అపు రూపమైన కానుక. వివిధ భాషలకు సులభంగా వ్యాఖ్యానాలు రచించి మధ్వ సిద్ధాంత ఔన్నత్యాన్ని ప్రతిపాదించారు. ఐతరేయోపనిషత్తు మినహా తొమ్మిది ప్రధాన ఉపనిషత్తులకు వ్యాఖ్యానాలు రచించారు. 1671 లో తన శిష్యబృందంతో రాబోయే 800 సంవత్సరాలు జీవించే ఉంటానని చెప్పి మంత్రాలయంలో జీవ సమాధి పొందడానికి సంసిద్ధుడైనాడు. క్రీస్తుకు 1671 వ సంవత్సరం శ్రావణ బహుళ ద్వితీయ గురువారం నాడు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనంలో ప్రవేశించారు. వేదమంత్ర పఠనం జరుగుతూ ఉండగా స్వామి అందులో కూర్చున్నారు. అక్కడ చేరిన వేలకొలది భక్తులు హరినామ కీర్తన సాగిస్తూ ఉండగా స్వామి నైమిత్తికాలు పూర్తి చేసుకుని శుచియై చేతిలో వీణను పట్టుకుని సమాధిలో ప్రవేశించారు. శ్వాసని నిలిపివేసి మనోలయం చేశారు. గండకీ నది నుంచి తెప్పించిన 1200 సాలిగ్రామాలతో బృందావన సమాధిని మూసి వేశారు. సమాధి గతుడైన తర్వాత ఆయన చూపిన మహిమలు, చేసిన అద్భుతాలు కోకొల్లలు. 700 సంవత్సరాలు సూక్ష్మరూపంలో బృందావనంలో ఉండి తన భక్తులను అనుగ్రహి స్తానని ఆయన ప్రకటన చేశారు. శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. మంత్రాలయం లోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి.

# ఔషధానికి ట్రంప్ సుస్తీ

న్యూఢిల్లీ, తొలిఅడుగు : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి కాలుదువ్వుతుండటం.. ఇప్పుడు భారత్‌సహా అన్ని దేశాల్లో గుబులు పుట్టిస్తున్నది. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డ భారతీయ ఔషధ పరిశ్రమకు పెద్ద దెబ్బేనన్న అభిప్రాయాలు రోజురోజుకూ పెరుగుతుండటం గమనార్హం. సుంకాలు పెంచితే లక్ష కోట్ల రూపాయలపైనే దేశీయ ఫార్మా ఇండస్ట్రీ ప్రభావితం కావచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయిప్పుడు. తొలి దశలో 25 శాతం చొప్పున భారతీయ ఫార్మా దిగుమతులపై ట్రంప్ సర్కారు సుంకాలు వేయవచ్చని తెలుస్తున్నది. క్రమేణా దీన్ని పెంచుతూపోయే వీలున్నట్టు సమాచారం. అమెరికాలో మళ్లీ తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి, అక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచడానికి దేశంలోకి వస్తున్న విదేశీ వస్తువులపై దిగుమతి సుంకాలను పెంచడమే మార్గమని ట్రంప్ భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆటో, సెమీకండక్టర్స్‌తోపాటు ఫార్మా దిగుమతులపైనా హై టారిఫ్‌లను పరిశీలిస్తున్నట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. అమెరికాలో తయారు చేయండి.. లేకపోతే అధిక టారిఫ్‌లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇప్పటికే ఆయా కంపెనీలకు ట్రంప్ సర్కారు తేల్చిచెప్పినట్టు కూడా తెలియవస్తున్నది. ఇక ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఫార్మా ఉత్పత్తులపై అమెరికా ఎలాంటి సుంకాలు వేయడం లేదు. కానీ అమెరికా నుంచి దిగుమతి అవుతున్న ఔషధాలపై భారత్ 10 శాతం సుంకాలను వేస్తున్నది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి దారితీస్తున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.




### మన ఫార్మాతో లాభమే..


అమెరికాకు భారతీయ ఫార్మా దిగుమతులతో లాభమే ఎక్కువగా జరుగుతున్నది. అగ్రరాజ్య ఆరోగ్య సంరక్షణ రంగాన్ని 2022లో దాదాపు 408 బిలియన్ డాలర్ల మేర చౌక జనరిక్ ఔషధాలు ఆదుకున్నాయి. ఇవన్నీ భారత్, చైనా నుంచి వస్తున్నవే. దీంతో ఇప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అమెరికా ప్రజలపైనే భారం మోపినట్టు అవుతుందన్న వాదనలూ తెరపైకి వస్తున్నాయి. దీంతో ఇప్పటికైతే ఫార్మా ఇండస్ట్రీకి సుంకాల నుంచి మినహాయింపు దక్కే అవకాశాలూ లేకపోలేదని అంటున్నారు. ప్రధానంగా భారతీయ ఔషధ కంపెనీలు తక్కువ లాభాలకే అమెరికా మార్కెట్‌లో తమ మందులను విక్రయిస్తున్నాయని మార్కెట్ నిపుణులూ గుర్తుచేస్తున్నారు.

### ఏటా రూ.లక్షల కోట్లలో నష్టం?

ట్రంప్ హెచ్చరిస్తున్నట్టుగా ఏప్రిల్ 2 నుంచి అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తే.. ఏటా లక్షల కోట్ల రూపాయల్లో నష్టం వాటిల్లుతుందని అంచనా. రసాయనాలు, లోహ వస్తువులు, నగలు, ఆటోమొబైల్స్, ఔషధాలు, వ్యవసాయం–ఆహారోత్పత్తి రంగాల కంపెనీలకు ఈ సుంకాల సెగ అధికంగా తగలనున్నది. అమెరికాకు భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్నాయి. 2021–22లో 5.7 బిలియన్ డాలర్ల మేర జరిగాయి. ఈ క్రమంలో భారతీయ అగ్రీ ఎక్స్‌పోర్ట్స్‌పై 100 శాతం సుంకాలకు వీలున్నట్టు చెప్తున్నారు. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులకూ ఇబ్బందేనంటున్నారు. ఈ ఏడాదికి ఐఫోన్ల ఎగుమతి భారత్ నుంచి అమెరికాకు 8 బిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని అంచనా. దీంతో వీటిపై ట్రంప్ సుంకాల ప్రభావం పడనున్నది. అలాగే ఆభరణాలు, విలువైన రత్నాల ఎగుమతులు 7.6 బిలియన్ డాలర్లదాకా, యంత్ర పరికరాల ఎగుమతులు 6.1 బిలియన్ డాలర్ల వరకు ప్రభావితం కావచ్చని వినిపిస్తున్నది. 2023–24లో అమెరికాకు భారతీయ ఎగుమతులు 77.51 బిలియన్ డాలర్లుగా.. అమెరికా నుంచి దిగుమతులు 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

### ఇదీ సంగతి..

గత ఏడాది అమెరికాకు భారత వ్యాపార ఎగుమతులు సుమారు 74 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ముత్యాలు, రత్నాలు, ఆభరణాల వాటానే 8.5 బిలియన్ డాలర్లు. ఔషధాల వాటా మరో 8 బిలియన్ డాలర్లుండగా, పెట్రోకెమికల్స్ ఎగుమతులు దాదాపు 4 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక 2023లో అమెరికా నుంచి భారత్‌కు దిగుమతైన వస్తూత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం సగటున సుమారు 11 శాతం సుంకాలను వేసింది. భారత్ నుంచి అమెరికాకు దిగుమతైన వాటిపై అక్కడి ప్రభుత్వం వేసిన సుంకాలతో పోల్చితే ఇది దాదాపు 8.2 శాతం అధికం. మోటర్‌సైకిళ్లు, యాపిల్స్, క్రాన్‌బెర్రీస్, బాదాం, చిక్‌పీస్, వ్యాధి నిర్ధారణ వైద్య పరికరాల వంటి భారత్‌కు వస్తున్న కొన్ని ప్రధాన అమెరికా ఉత్పత్తులపై రెండంకెల స్థాయిలో దిగుమతి సుంకాలను మోదీ సర్కారు మోపుతున్నది. నిజానికి అంతకుముందు ఇంకా ఎక్కువే ఉండేవి. బడ్జెట్‌లో తగ్గించినప్పటికీ మోటర్‌సైకిళ్లపై 30 శాతం, బాదాంపై 42–120 శాతం, యాపిల్స్‌పై 50 శాతం, డయాగ్నోస్టిక్ పరికరాలపై 35 శాతం సుంకాలు వర్తిస్తున్నాయి. అయితే ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్ దేశాల నుంచి వస్తున్న దిగుమతుల కంటే అమెరికా నుంచి వస్తున్న దిగుమతులపైనే సుంకాలు ఎక్కువగా ఉంటున్నాయి. మినరల్స్‌పై సగటున 9.2 శాతం, పాదరక్షలపై 26.1 శాతం, టెక్స్‌టైల్స్‌పై 24.8 శాతం సుంకాలు పడుతున్నాయి. ఈ తీరే ఇప్పుడు ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతున్నది. ఈ క్రమంలోనే తమపై ఎంత సుంకం వేస్తే.. అంతే సుంకం తిరిగి వేస్తామని తెగేసి చెప్తున్నారు. వచ్చే నెల 2 నుంచి టారిఫ్‌లుంటాయని ప్రకటించారు. ఫలితంగా భారత్‌పై ఇప్పుడు ఒత్తిడి పెరుగుతున్నది. వీలున్నంత వరకు ఆయా అమెరికా వస్తూత్పత్తులపై దిగుమతి సుంకాలకు కోత పెట్టింది. మరికొన్నింటిని సమీక్షిస్తున్నది. అమెరికా టారిఫ్‌ల పెంపు భారతీయ జనరిక్ ఔషధాల తయారీ సంస్థలను పెద్ద ఎత్తున ప్రభావితం చేయగలదు. అయితే అమెరికా అవసరాల దృష్ట్యా ఫార్మాస్యూటికల్స్, జనరిక్ డ్రగ్స్‌పై ఈ సుంకాల నుంచి మినహాయింపు లభించగలదని ఆశిస్తున్నాను. అలాకాకపోతే అమెరికాలో తయారీపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.



## సపోటాలో ఇంత మ్యాటరుందా..



తొలిఅడుగు, ఆరోగ్యం :సపోటాలు భారత్ చెందిన పండ్లు కావు. ఇవి మధ్య అమెరికా, మెక్సికోకు చెందిన ఉష్ణమండల పండు. అయినా కూడా భారతీయ మార్కెట్లలో ఇవి ఎక్కువగా దొరుకుతుంటాయి. వీటిని తినడానికి చాలా మంది ఇష్టపడరు. గోధుమ రంగులో, నోట్లో వేసుకోగానే కరిగిపోయే ఈ పండులో ఎన్నో ప్రయోజనాలున్నాయి. వీటి గురించి కచ్చితంగా ఈ విషయాలను తెలుసుకుని తీరాలి. సపోటా పండ్లు ఎనర్జీకి పవర్ హౌజ్ లాంటివంటారు. శరీరంలో నిస్సత్తువ ఆవహించినప్పుడు బలహీనంగా ఉన్నప్పుడు రెండు లేదా మూడు సపోటా పండ్లను తింటే శరీరం వెంటనే శక్తిని పుంజుకుంటుంది. వీటికి అంత పవర్ ఉంది. ఈ పండ్లలో పిండిపదార్థాలు, మాంసకృత్తులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కానీ, ఈ చెట్టు అన్ని ప్రాంతాల్లో పెరగదు. ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతుంది. మొట్టమొదటగా స్పానిష్ రాజులు పిలిప్పీన్స్‌లో సపోటా తోటల పెంపకాన్ని మొదలు పెట్టారట. సపోట కాయలు చెట్టుకు ఉన్నప్పుడు పండవు. ఇదే వీటిలో ఉండే స్పెషాలిటీ. కోసిన తర్వాతనే పండుతాయి. మన రోజూవారి ఆహారంలో తగినంత ఫైబర్ లేకపోవడం వల్ల ఎన్నో రకాల సమస్యలు వస్తుంటాయి. మలబద్ధకం అందులో ప్రధానమైంది. సపోటాల్లో ఫైబర్ కావలసినంత దొరుకుతుంది. ఒక్కో పండులో దాదాపు 9 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగు పరిచి గట్ ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. సాధారణంగా ఈ పండ్లు వేసవిలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఎండాకాలం రాగానే డీహైడ్రేషన్ కారణంగానో లేక అధిక ఉష్ణోగ్రతల వల్లనో నీరసం నిస్సత్తువ కమ్మేస్తుంటాయి. అలాంటప్పుడు రెండు సపోటాలను తిన్నారంట ఇక వెంటనే హుషారుగా మారిపోతారు. ఎవరైతే జీర్ణాశయానికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారో వారికి ఇదొక మంచి ఔషధంలా పనిచేస్తుంది. ఇందులో టానిన్లు, ఫాలీఫెనాల్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు తగ్గిస్తాయి. సపోటాలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. ఇది గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్నితగ్గిస్తుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు రక్తప్రసరణను ఆరోగ్యంగా ఉంచడం వల్ల కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. సపోటాలు ఆరోగ్యానికి ఎంతో మంచివి. వీటి రుచి కూడా గొప్పగా ఉంటుంది. అందుకని వీటిని మోతాదు మించి తీసుకుంటే అనర్థాలే వస్తాయి. సపోటాలను అదేపనిగా తినడం మంచిది కాదు. దీని వల్ల అజీర్ణంతో పాటు పొట్ట ఉబ్బరం సమస్య కూడా వస్తుంది.

# ఆరోగ్యానికి అమృతం ఈ పండు..



తొలిఅడుగు, ఆరోగ్యం : అవకాడో తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. నేటి కాలంలో పెరుగుతున్న ఊబకాయం సమస్యను వదిలించుకోవడానికి ఇది ఎంతో సహాయపడుతుందని అంటున్నారు. అవకాడో పండు గురించి చాలా మందికి తెలియదు? ఈ పండు రుచితో పాటు ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంగా కలిగి ఉంటుంది. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, దాని ఆరోగ్యకరమైన లక్షణాల కారణంగా చాలా మంది ఎంత ఖరీదైనా కొనుగోలు చేస్తున్నారు. అవకాడో పండులో అమృతం ఉంటుందని ఆరోగ్య నిపుణులు సైతం అంటున్నారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అధ్యయనాలు రుజువు చేశాయి. అంతేకాకుండా నేటి కాలంలో పెరుగుతున్న ఊబకాయం సమస్యను వదిలించుకోవడానికి కూడా ఇది సహాయపడుతుంది. సాధారణంగా ఆరోగ్యం బాగుంటే ఆసుపత్రికి దూరంగా ఉండవచ్చు. ఇది జరగాలంటే మన ఆహార ఎంపికలు సరిగ్గా ఉండాలి. అప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అటువంటి ఆరోగ్యకరమైన ఆహారాల జాబితాలో అవకాడో ఒకటి. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్లు, ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇందులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ ఇ, ఫోలేట్, ఫైబర్ ఉంటాయి. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది. అందుకే అవకాడో క్రమం తప్పకుండా తినాలని సూచిస్తుంటారు వైద్యులు. అవకాడోలో లభించే పోషకాలు, ఫైబర్ కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అవకాడోలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది ఆకలిని తగ్గించడం ద్వారా అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీని వల్ల బరువు అదుపులో ఉంటుంది. ఊబకాయాన్ని తగ్గిస్తుంది. క్రమంగా మీరు స్లిమ్‌గా మారవచ్చు.

# కీళ్లనొప్పులకు అద్భుత ఆయుర్వేదం..!



తొలిఅడుగు, ఆరోగ్యం : ఆయుర్వేదంలో తమలపాకులకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ ఆకులలో విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రిబోఫ్లేవిన్, కెరోటిన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తమలపాకులను నమలడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నట్లే, వాటిని నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు సులభంగా తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చాలా మంది భోజనం తర్వాత తమల ఆకులు తినడం ఒక సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. ఇది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు, దీని వెనుక చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అంతే కాకుండా తమలపాకులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయని, ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే ఆయుర్వేదంలో తమలపాకులకు ప్రత్యేక స్థానం ఇచ్చారు మన పూర్వికులు. ఈ ఆకులలో విటమిన్ సి, థయామిన్, నియాసిన్, రిబోఫ్లేవిన్, కెరోటిన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. తమలపాకులను నమలడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నట్లే, వాటిని నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి సులభంగా ఉపశమనం లభిస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మరి ఈ ఇంటి నివారణ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఇది ఏ సమస్యకు మంచిదో తెలుసుకోండి. పూర్తి సమాచారం ఇక్కడ ఉంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది: తమలపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. తమలపాకులను నీటిలో మరిగించి తాగడం వల్ల అజీర్ణం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. తమలపాకులు జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇవి ఎంతో మేలు చేస్తాయి. తమలపాకులను నీటిలో మరిగించి త్రాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. అందువల్ల, ఇది డయాబెటిస్ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. తమలపాకులు శరీరాన్ని విషరహితం చేసి చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తాయి. కాబట్టి, ఈ నీటిని ప్రతిరోజూ తాగవచ్చు. దీనివల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. అలాగే తమలపాకులను నీటిలో మరిగించి తాగడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే దీనిలోని శోథ నిరోధక లక్షణాలు నొప్పిని తగ్గించే శక్తిని కలిగి ఉంటాయి. తమలపాకులను వేడి నీటిలో మరిగించి తాగడం వల్ల గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. తమలపాకులు నోటి దుర్వాసన నుంచి కూడా ఉపశమనాన్ని అందిస్తాయి. దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

# వీటిని చిన్న చూపు చూడొద్దు..



తొలిఅడుగు, ఆరోగ్యం : ఆయుర్వేదంలో ఎండుద్రాక్ష (కిస్‌మిస్) లను అత్యుత్తమ సూపర్‌ఫుడ్‌లలో ఒకటిగా చెబుతారు.. దీనిలోని ఔషధగుణాలు ఎన్నో సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్ష రుచికరంగా ఉండటమే కాకుండా, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉన్నాయి.. దీనిలోని పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఆయుర్వేదంలో ఎండుద్రాక్ష (కిస్‌మిస్) లను అత్యుత్తమ సూపర్‌ఫుడ్‌లలో ఒకటిగా చెబుతారు.. దీనిలోని ఔషధగుణాలు ఎన్నో సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్ష రుచికరంగా ఉండటమే కాకుండా, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉన్నాయి.. దీనిలోని పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.. నానబెట్టిన ఎండుద్రాక్షలు తినడం అమృతం కంటే తక్కువ కాదని మీకు కూడా తెలుసు%ొ% అందుకే తరచూ వైద్యులు, డైటీషియన్లు నానబెట్టిన కిస్‌మిస్ లను తీసుకోవాలని సూచిస్తుంటారు.. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల ఎన్నో సమస్యలు దూరమవుతాయని పేర్కొంటున్నారు. మీ జీర్ణవ్యవస్థ బలంగా ఉండాలని, మీ చర్మం మెరవాలని.. మీ శరీరం ఉత్సాహంగా ఉండాలని మీరు కోరుకుంటే, ఎండుద్రాక్షలను నీటిలో నానబెట్టి .. ఉదయాన్నే తినడం చాలా మంచిది.. ఆయుర్వేదంలో, ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందించే ప్రభావవంతమైన చికిత్సగా పరిగణిస్తారు. ఎండుద్రాక్షలో ఐరన్, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవి శరీరంలోని వివిధ భాగాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. ముఖ్యంగా మీరు జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే లేదా రక్త శుద్ధీకరణను మెరుగుపరచుకోవాలనుకుంటే, నానబెట్టిన ఎండుద్రాక్షలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో ఐరన్ ఉంటుంది.. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది రక్తహీనతకు చికిత్స చేయడానికి సులభమైన.. ప్రభావవంతమైన నివారణ. దీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ పరిస్థితి మెరుగుపడుతుంది.. శరీర రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.. తద్వారా జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్లు నివారించవచ్చు..

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# జాన్వీ కపూర్ కత్తిలాంటి లుక్ అదిరిపోయింది..






తొలిఅడుగు, : గతేడాది యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. మ్యాన్ ఆఫ్ మాసెస్ నటించిన ఈ చిత్రానికి డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించారు. మొత్తం రెండు భాగాలుగా తెరకెక్కిస్తోన్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్.. దసరా కానుకగా విడుదల భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో తారక్ జోడిగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమైంది జాన్వీ. ఈ సినిమాలో అచ్చతెలుగు పల్లెటూరి అమ్మాయిగా కనిపించి అందం, అభినయంతో కట్టిపడేసింది. ప్రస్తుతం దేవర పార్ట్ 2 ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. మరోవైపు ఎన్టీఆర్ వార్ 2 చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఇదిలా ఉంటే.. ఈరోజు జాన్వీ కపూర్ పుట్టినరోజు. ఈ సందర్భంగా చిత్రయూనిట్ దేవర నుంచి మరో పోస్టర్ రిలీజ్ చేసింది. మార్చి 6న జాన్వీ కపూర్ 28వ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమెకు అభిమానులు, సినీప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. అలాగే ఆర్సీ 16 సినిమా నుంచి సైతం జాన్వీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ అయ్యింది. ఇటు దేవర టీం సైతం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ తంగం పాత్రకు సంబంధించిన కొత్త పోస్టర్ షేర్ చేసింది. ఇందులో జాన్వీ కపూర్ భుజాన చేపలను తగిలించుకుని .. నోటితో కత్తిని పట్టుకుని కనిపించింది. కోర చూపులు చూస్తూ కుర్రాళ్లను కట్టిపడేస్తుంది జాన్వీ. దీంతో ఈ బ్యూటీ లుక్స్ పై క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు నెటిజన్స్.

అందాలతో గత్తరలేపుతోన్న హీరోయిన్..

ప్రస్తుతం రిలీజ్ చేసిన జాన్వీ కపూర్ పోస్టర్ నెట్టింట వైరలవుతుంది. దీంతో దేవర పార్ట్ 2లో జాన్వీ పాత్రపై మరింత క్యూరియాసిటీ నెలకొంది. డైరెక్టర్ కొరటాల ప్రస్తుతం దేవర పార్ట్ 2 ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉన్నట్లు సమాచారం.

# ప్రయాణమే ముఖ్యం ఫలితాలు పట్టించుకోను..

తొలిఅడుగు, : 'జయాపజయాలు నన్ను ప్రభావితం చేయలేవు. వాటి కారణంగా ఆనందంగా లేనని, బాధపడనని నేననను. కానీ అది ఆ క్షణం వరకే. ఫలితం ఏదైనా మరింత ఉత్సాహంగా ముందుకు సాగడమే నాకు తెలుసు.' అని అలియాభట్ అన్నారు. గత ఏడాది విడుదలైన ఆమె 'జిగ్రా' సినిమా పెద్దగా ఆడలేదు. ఈ ఫలితంపై అలియా కూడా ఇప్పటివరకూ స్పందించలేదు. రీసెంట్‌గా 'జిగ్రా' గురించి ఆమె మాట్లాడారు. 'నాకు నటన అంటే ఇష్టం. సినిమా అంటే ప్రాణం. అందుకే ఓ వైపు నటిస్తూ, మరో వైపు నిర్మాతగా కూడా కొనసాగుతున్నా. సినిమాకు సంబంధించి నాకు ఎన్నో కలలు ఉన్నాయి. వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కష్టపడుతూనే ఉంటా. ఈ క్రమంలో ఎలాంటి ఫలితాలు వచ్చినా పట్టించుకోను. గత ఏడాది 'జిగ్రా' సినిమా చేశాను. నిజానికి అది నా డ్రీమ్ ప్రాజెక్ట్. కొత్తగా ప్రయత్నించాను. దర్శకుడు వాసన్ బాలా కూడా బాగానే తీశారు. కానీ ఫలితం మాత్రం వేరేగా వచ్చింది. కానీ నిరాశపడలేదు. మరింత ఉత్సాహంతో ముందుకెళ్తున్నా.' అని చెప్పారు అలియాభట్.



# నాన్‌స్టాప్ వినోదం



తొలిఅడుగు, : నయనతార ప్రధాన పాత్రలో రూపొందిన 'మూకుతి అమ్మన్' చిత్రం 'అమ్మోరు తల్లి' పేరుతో తెలుగులో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమాకి సీక్వెల్‌గా 'ముకుతి అమ్మన్ 2' తెరకెక్కనుంది. నయనతార లీడ్‌రోల్ పోషిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సుందర్.సి దర్శకుడు. వెల్స్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటైర్టైన్మెంట్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. గురువారం చెన్నైలో ఈ సినిమాకోసం నిర్మిస్తున్న కోటి రూపాయల భారీ సెట్‌లో ఈ సినిమాకు సంబంధించిన పూజాకార్యక్రమాలు లాంఛనంగా జరిగాయి. చిత్ర యూనిట్‌తో పాటు టాలీవుడ్ నిర్మాతలు సునీల్ నారంగ్, జగదీష్. సి.కల్యాణ్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. 'మూకుతి అమ్మన్ 2' అన్ లిమిటెడ్ నవ్వులతో, ఎక్సయిటింగ్ కథాంశంతో రూపొందనున్నదని, నయన్‌నతార పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సుందర్.సి తెలిపారు. దునియా విజయ్, రెజీనా కాసాండ్రా, యోగిబాబు, ఊర్వశి, అభినయ, రామచంద్రరాజు, అజయ్‌ఘోష్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: గోపీ అమర్‌నాథ్, సంగీతం: హిప్ హాప్ ఆది

# హృదయాన్ని కదిలిస్తుంది



తొలిఅడుగు, : మరాఠీ యోధుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా రూపొందిన 'ఛావా' చిత్రానికి దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తున్నది. విక్కీ కౌశల్, రష్మిక మందన్న జంటగా నటించిన ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. దినేష్ విజన్ నిర్మాత. ఈ సినిమా వసూళ్లు 700కోట్లకు చేరువవుతున్నాయి. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ తెలుగులో విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు వెర్షన్ రిలీజ్ సందర్భంగా హీరో విక్కీకౌశల్ ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సినిమా విడుదలైన మొదటివారం నుంచి తెలుగులో డబ్ చేయాలనే డిమాండ్స్ వచ్చాయని, గీతా ఆర్ట్స్ సంస్థ రిలీజ్ చేయడం ఆనందంగా ఉందని, శంభాజీ మహారాజ్ అసమాన త్యాగాన్ని ఆవిష్కరిస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్ని కదిలిస్తుందని విక్కీ కౌశల్ వీడియోలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 550 స్క్రీన్స్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ వెల్లడించింది.

# ఆపద్బాంధవుడు అక్షర్




తొలిఅడుగు, దుబాయ్: పదకొండేండ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసినా ఏడాదిన్నర క్రితం వరకూ రవీంద్ర జడేజా నీడన మరుగున పడిపోయిన స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్.. ఇప్పుడు అతడి వారసుడిగా ఎదగడమే కాకుండా మిడిలార్డర్‌లో జట్టుకు వెన్నెముకగా నిలుస్తున్నాడు. సాధారణంగా ఈ స్థానంలో అద్భుతమైన రికార్డు కలిగిన కేఎల్ రాహుల్‌ను వెనక్కి జరిపి మరీ అక్షర్‌ను ముందుకు పంపడం సాహసమే అయినప్పటికీ తనకు అప్పజెప్పిన బాధ్యతలకు అతడు వంద శాతం న్యాయం చేస్తున్నాడు. పంత్ వైఫల్యంతో టాపార్డర్‌లో ఎడమ చేతివాటం బ్యాటర్ లేకపోవడం జట్టు కూర్పును దెబ్బతీస్తున్న తరుణంలో మేనేజ్‌మెంట్.. ఆ సమస్యకు అక్షర్ రూపంలో చెక్ పెట్టేందుకు ఈ ప్రయోగం చేసింది. గత నెలలో ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అతడు.. 52, 41 నాటౌట్, 13తో మేనేజ్‌మెంట్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆ అవకాశాన్ని రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు. తాజాగా చాంపియన్స్ ట్రోఫీలోనూ అక్షర్.. అటు బంతితో పాటు బ్యాట్‌తోనూ అంచనాలకు మించి రాణిస్తూ మిడిలార్డర్ కష్టాలకు చెక్ పెడుతున్నాడు.

**ఆ ధైర్యంతోనే..**

వాస్తవానికి 2014లోనే భారత్ తరపున వన్డేలలో ఎంట్రీ ఇచ్చిన అక్షర్‌కు జడేజా నీడలో సరైన గుర్తింపు రాలేదు. జడ్డూ లాగే స్లో లెఫ్టార్మ్ స్పిన్, లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేసే అక్షర్.. 2022లో వెస్టిండీస్‌తో బార్బడోస్‌లో జరిగిన మ్యాచ్‌తో తన బ్యాటింగ్ స్కిల్స్‌ను ప్రపంచానికి పరిచయం చేశాడు. ఆ మ్యాచ్‌లో అక్షర్.. 66 బంతుల్లో 3 బౌండరీలు, ఐదు భారీ సిక్సర్లతో 64 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. వన్డేలలో అతడికి అదే తొలి అర్ధ సెంచరీ. ఈ ఇన్నింగ్స్‌తోనే తాను ఫినిషర్ కాగలనన్న ధైర్యం వచ్చిందని అక్షర్ గతంలో ఓసారి వ్యాఖ్యానించాడు. దీంతో గతేడాది శ్రీలంకతో వన్డే సిరీస్‌లోనే అక్షర్.. ఐదో స్థానానికి ప్రమోట్ అయ్యాడు. ఆ సిరీస్‌లో 33, 44 స్కోర్లతో ఫర్వాలేదనిపించాడు. ఇక ఇంగ్లండ్ సిరీస్‌లో అగ్రెసివ్ బ్యాటింగ్‌తో అతడు ఆడిన తీరుకు కోచ్ గంభీర్, సారథి రోహిత్ ఫిదా అయ్యారు. రాహుల్‌ను వెనక్కి నెట్టడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చినా వాటిని లెక్కచేయకుండా అక్షర్‌ను ప్రమోట్ చేసి విమర్శలకు ఆటతీరుతోనే చెక్ పెడుతున్నారు.

**నిఖార్సైన ఆల్‌రౌండర్**

చాంపియన్స్ ట్రోఫీ తొలి రెండు మ్యాచ్‌లలో పెద్దగా బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోయినప్పటికీ న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో 30 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన తరుణంలో శ్రేయాస్ అయ్యర్‌తో కలిసి అక్షర్ భారత ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. రోహిత్, గిల్, కోహ్లీ వంటి స్టార్ బ్యాటర్లు విఫలమైన చోట.. కీలకమైన 42 పరుగులు చేసి శ్రేయాస్‌తో ఐదో వికెట్‌కు 98 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంతో భారత్ 249 పరుగుల పోరాడే స్కోరును సాధించింది. బ్యాట్‌తో మెరిసిన అక్షర్.. ఆ తర్వాత బంతితో 10 ఓవర్లలో 32 పరుగులే ఇచ్చి తన స్పెల్‌లో లాస్ట్ బాల్‌కు ప్రమాదకర కేన్ విలియమ్సన్‌ను ఔట్ చేశాడు. విలియమ్సన్ అప్పటికే 81 పరుగులు చేసి ఆ జట్టును విజయపథం వైపు నడిపిస్తుండగా అక్షర్ అతడిని ఔట్ చేయడంతో మ్యాచ్ భారత్ వైపు మళ్లింది. వరుణ్ ఐదు వికెట్ల ప్రదర్శనతో అక్షర్ ప్రదర్శనను ఎవరూ పట్టించుకోలేదు. ఇక సెమీస్‌లో ఆస్ట్రేలియాతోనూ అక్షర్ ఆల్‌రౌండ్ షోతో టీమ్‌ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించాడు.

# ముంబై మెరిసె



తొలిఅడుగు, లక్నో: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ దుమ్మురేపుతున్నది. టైటిల్‌పై మరోమారు కన్నేసిన ముంబై ఆ దిశగా దూసుకెళుతున్నది. గురువారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా ఆరు మ్యాచ్‌ల్లో నాలుగో గెలుపుతో రెండో స్థానంలో నిలిచి ప్లేఆఫ్స్ రేసుకు మరింత చేరువైంది. యూపీ నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యాన్ని ముంబై 18.3 ఓవర్లలో 153/4 స్కోరు చేసింది. ఓపెనర్ హిలీ మాథ్యూస్(46 బంతుల్లో 68, 8ఫోర్లు, 2సిక్సులు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగింది. యూపీ బౌలర్లను చీల్చిచెండాడుతూ బౌండరీలతో కదంతొక్కింది. మరో ఓపెనర్ అమెలియా కెర్(10) విఫలమైనా..మాథ్యూస్ తన జోరు కొనసాగించింది. ఆఖర్లో అమన్‌జ్యోత్‌కౌర్(12 నాటౌట్), యస్తికా భాటియా(10 నాటౌట్) గెలుపు తీరాలకు చేర్చారు. హారిస్‌కు(2/11)కు రెండు వికెట్లు దక్కాయి. తొలుత కెర్(5/38) ధాటికి యూపీ 20 ఓవర్లలో 150/9 స్కోరు చేసింది. జార్జియా(55) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు.

# తల్లి కాబోతున్న వినేశ్



తొలిఅడుగు, న్యూఢిల్లీ: భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ తల్లి కాబోతున్నది. ఈ విషయాన్ని తన భర్త సోమ్‌వీర్ రాఠితో కలిసి గురువారం సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. 2018లో సోమ్‌వీర్‌ను పెండ్లి చేసుకున్న వినేశ్ తన సంతోషాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో షేర్ చేసుకుంది. పారిస్(2024) ఒలింపిక్స్‌లో అనూహ్య రీతిలో కెరీర్‌కు వీడ్కోలు పలికిన వినేశ్ 'కొత్త చాప్టర్‌తో మా ప్రేమాయణం కొనసాగుతోంది' అని రాసుకొచ్చింది. రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికిన వినేశ్..కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే.

# మార్చి 21 నుంచి 8వ ఎలైట్ వుమెన్స్ నేషనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్

తొలిఅడుగు,: న్యూఢిల్లీ: 8వ ఎలైట్ మహిళల జాతీయ బాక్సింగ్ పోటీలు.. ఈనెల 21వ తేదీ నుంచి గ్రేటర్ నోయిడాలోని గౌతమ్ బుద్ధా యూనివర్సిటీలో జరగనున్నాయి. యూపీ బాక్సింగ్ అసోసియేషన్, వరల్డ్ బాక్సింగ్ అండ్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వరంలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. 1984, జనవరి ఒకటో తేదీ నుంచి 2005 డిసెంబర్ 31వ తేదీ మధ్య జన్మించిన వాళ్లు మాత్రమే ఈ పోటీలకు అర్హులు. ప్రతి రాష్ట్ర యూనిట్ నుంచి సుమారు 10 మంది బాక్సర్లు పోటీపడేందుకు ఛాన్స్ ఇవ్వనున్నారు. మార్చి 10వ తేదీలోగా ఎంట్రీ ఇవ్వాల్సి ఉంటుంది. మార్చి 15వ తేదీన పేర్లను కన్ఫర్మ్ చేస్తారు. ఎలైట్ వుమెన్స్ నేషనల్ చాంపియన్‌షిప్ ద్వారా.. భవిష్యత్తు చాంపియన్లను తయారు చేయవచ్చు అని, యువ ట్యాలెంట్ ను ప్రోత్సహిస్తున్నామని, వారిలో ఉత్తమ క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నామని, ఒలింపిక్స్ ప్రిపరేషన్‌లో ఇది భాగం అవుతుందని, రాబోయే మూడేళ్లలో బాక్సర్లను తీర్చిదిద్దవచ్చు అని బీఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హేమంత కుమార్ కలితా తెలిపారు. మూడు రౌండ్ల ఫార్మాట్‌లో టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ప్రతి బౌట్‌లో మూడు నిమిషాల రౌండ్లు ఉంటాయి. ఒక నిమిషం రెస్ట్ పీరియడ్ ఉంటుంది. టెన్ పాయింట్ స్కోరింగ్ సిస్టమ్‌ను కచ్చితంగా అమలు చేయనున్నారు. వరల్డ్ బాక్సింగ్ టెక్నికల్ అండ్ కాంపిటీషన్ రూల్స్ ప్రకారం టోర్నీ నిర్వహించనున్నారు. ప్రతి రోజూ బాక్సర్లకు వెయిట్ టెస్ట్ చేయనున్నారు.

